**పత్రికా ప్రకటన** **తేది. 15.02.2017.**

# కన్నకూతుర్ని మానభంగం చేసిన కేసులో తండ్రికి 10 సం॥ జైలు రూ 30,000/- జరిమానా.

నున్న పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్డెర కాలనికి చెందిన కన్నతండ్రి దేరంగుల ఏడుకొండలు (40) తన కామవాంచతో తన కుతురైన మైనర్ బాలికను 2015వ సంవత్సరం నుండి ఇంటిలో బాలిక ఒంటరిగా ఉన్న సమయంలో బెదిరించి పలుమార్లు అత్యాచారం చేస్తున్నట్లు ది.20.04.2016న నున్న పోలీస్ స్టేషన్‌లో కేసుగా నమోదు చేయడం జరిగింది.

విచారణలో ముద్దాయి అయిన దేరంగుల ఏడుకొండలు (40) తన కామవాంచతో తన కన్న కుతురు అనికూడా చూడకుండా ఆ మైనర్ బాలికను పలుమార్లు అత్యాచారం చేసినట్లు ఈ విషయం ఎవరికైనా చెపితే చంపుతానని బెదిరించినట్లు, విచారణలో తేలడంతో పోలీసులు ముద్దాయిని అదుపులోనికి తీసుకుని అరెస్టు చేసి కోర్టుకు పెట్టడం జరిగింది.

ఈ నేపథ్యంలో మైనర్ బాలిక యొక్క తల్లి ఇచ్చిన ఫిర్యాదుపై ప్రత్యేకన్యాయస్థానం **(ఎ.సి.బి కోర్టు)** వారు ఈ కేసులో 15 మంది సాక్షులను విచారించి ఈ రోజున ది.15.02.2017న నిందితుడు దేరంగుల ఏడుకొండలు (40) కు 10 సం॥లు జైలు శిక్ష విధించడంతో పాటు రూ.30 వేల రుపాయలు జరిమానా విధించడం జరిగింది.

భాధితురాలికి న్యాయం చేయాలనే ఉద్ధేశంతో మరియు బాలిక ఆర్ధిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని, బాధితురాలికి అవసరమైన చదువుతో పాటు నష్టపరిహారాన్ని కూడా అందించవల్సిందిగా కోర్టు వారు కృష్ణాజిల్లా న్యాయసేవాధికార సంస్ధకు సిఫార్సు చేయడం జరిగింది.

-- xx --